**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.24.09.2018.**

# భార్యను కొట్టిన కేసులో భర్తకు జైలు శిక్ష మరియు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని నున్న **పోలీస్‌స్టేషన్‌లో నమోదైన క్రైం నెం.3/2017 సెక్షన్ 498 (ఎ), 326 ఐపిసి** కేసులో నిందితుడైన విజయవాడ, వాబేకాలనీకి చెందిన బియ్యపు రాజశేఖర్(31)పై ది.24.09.2018న 4వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నిందితునకు ఒక సవంత్సరం జైలు శిక్ష మరియు రూ.1,000 జరిమానా విధించడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ఫిర్యాది దారి అయిన బియ్యపు రమాదేవి పై నిందితుడు రాజశేఖర్‌కు 11 సంవత్సరాల క్రింతం వివాహం జరగగా వారిద్దరికి ఒక పాప మరియు బాబు సంతానం ఉండగా తన భర్త వివాహం జరిగినప్పటి నుండి మధ్య సేవించి ప్రతిరోజు మానశికంగాను శారీరకంగా వేదించి తన పుట్టింటి నుండి అదనపు కట్నం తీసుకుని రమ్మని వేదించేవాడు, ఈ విదంగా రమాదేవి అతన్ని 11 సంవత్సరాలు పాటు భరిస్తూ కాపురం చేస్తుండగా ది.31.12.2016వ తేది రాత్రి 10.30 గంటల సమయంలో రాజశేఖర్ బాగా మధ్య సేవించి అర్ధరాత్రి సమయంలో పిల్లలను బయటకు తీసుకుని వెళ్ళితున్న రాజశేకర్‌ను రమాదేవి వద్దనందుకు తనను కొట్టి కత్తితో దాడిచేయడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన సంఘటనపై బియ్యపు రమాదేవి నున్న పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు డబ్ల్యూ.హెచ్.సి శ్రీమతి డి.పద్మావతి గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, వాబేకాలనీకి చెందిన బియ్యపు రాజశేఖర్(31)ను ది.03.01.2017న అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా ఎనిమిది మంది సాక్షులను విచారించి నేరం రుజువుకావడంతో ఏపిపి శ్రీమతి హిమబిందు గారు వాదనల మేరకు, 4వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి ఇందిరా ప్రియదర్శిని గారు, ది.24.09.2018న నిందితునకు ఒక సవంత్సరం జైలు శిక్ష మరియు రూ.1,000 జరిమానా విధించడం జరిగింది.

---xx---